## విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి

### -రంగాపూర్‌లో విషాదం

**నందిగామ ఆగస్టు 20 ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో మంగళవారం సాయన్త్రం విద్యుత్ షాక్ తగిలి మురళి(34) అనే వ్యక్తి మృతి చెందారు.తన వ్యవసాయ పొలంలో డైరీఫాంలో కుట్టి మిషన్ పని చేయడం లేదని,విద్యుత్ సరఫరా కావడం లేదని ట్రాన్స్ఫార్మర్ వద్ద వైర్లు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షా గురై పడిపోవడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం శంషాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించిన మురళి చికిత్స పొందుతూ చనిపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు నందిగామ పోలీసులు తెలిపారు. మృతిచెందిన రైతుకు న్యాయం జరిగేలా ఉన్నతాధి కారులకు విన్నవించి ఆదుకుంటామని విద్యుత్ ఏఈ శ్రీధర్ మృతుని ధైర్యం చెప్పారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఫర్టిలైజర్స్ దుకాణాల్లో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ తనిఖీలు

**కొడంగల్ రూరల్, ఆగస్టు 20 (ప్రభాతవార్త:** కొడంగల్ పట్టణంలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాల్లో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరీ బుధవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజరత్నంతో కలిసి దుకాణాల్లో తనిఖీలతో రికార్డులు, స్టాకు నిల్వలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలని సూచించారు. కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు. నానో యూరియా వాడకంతో కలిగే లాభాలపై రైతులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శంకర్‌రాథోడ్, వ్యవసాయ అధికారులు రాజు రాథోడ్, శ్రీపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రూ.కోట్లలో నష్టం...

- ముంచేసిన భారీ వర్షాలు
- దెబ్బతిన్న పంటలు, రహదారులు
- పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు
- అంచనాల కసరత్తులో అధికారులు !



దుస్థితికి చేరుకున్న మేడిపల్లి-కద్మూర్ రోడ్డు.

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** రెండు వారాలుగా జిల్లాను భారీ వర్షాలు కుదిపేశాయి. దీనివల్ల పంటలు, రహదారులు భారీగా దెబ్బతిన్నాయి. పలు నివాస గృహాలు కూడా పాక్షికంగా, పలుచోట్ల పూర్తిగా కూలిపోయాయి. ఈ నష్టాలన్ని అంచనా వేసేందుకు అధికారులు కసరత్తులు చేపట్టనున్నారు. అయితే, ప్రాథమిక అంచనాల మేరకు రూ.5 కోట్ల వరకు వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని భావిస్తున్నారు. పత్తి, కంది, పెసర, మినుము, మొక్కజొన్న పంటలకు అపార నష్టం వాటిల్లింది. ఇంకా అనేక మండలాల్లో పంటలు నీట మునిగి ఉన్నాయి. వాటిపై ఆశలు సన్నగిల్లాయి. ఆయా పంటలన్నీ కలిపి కనీసం 8 వేల ఎకరాల వర కు దెబ్బతిన వచ్చని ఓ అంచనా. అయితే, ఇది కేవలం ప్రాథమిక అంచనాలు మాత్రమేనని, దీని ప్రభావం ఎక్కువ కూడా ఉండవ చ్చని భావిస్తున్నారు. దోమ, పరిగి, తాండూరు, వికారాబాద్, మర్పల్లి, నవాబ్‌పేట, మోమిన్‌పేట, పూడూరు, బషీరాబాద్, యాలాల, ధారూరు, పెద్దేముల్, బొంరాస్‌పేట, కొడంగల్, దుద్యాల మండలాల్లో భారీగా పంటలు నష్టపోయినట్లు సమాచారం. రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయికి వెళ్లి పంట నష్టంపై అంచనాలు తయారు చేయనున్నారు. ఇంకా వర్షాలు ఉన్నందున అధికారులు ఇప్పటి వరకు కొన్ని ప్రాంతాలు సందర్శించారు. గతంలో అపార పంట నష్టం వాటిల్లినా రైతులకు పెద్దగా సహాయం అందలేకపోయింది. సీఎం రేవంత్‌రెడ్డి రైతులను ఆదుకునేందుకు దృష్టి సారించారని తెలుస్తున్నది. ఇలా ఉండగా భారీ వర్షాలకు జిల్లాలో పెద్ద ఎత్తున రహదారులు దెబ్బతిన్నాయి. వికారాబాద్ - తాండూరు రహదారిపై ఇటీవల వేసిన ప్యాచ్ వర్క్ పూర్తిగా ధ్వంసమైంది. కోకట్ నుంచి రాస్నం వరకు, బాగైపల్లి నుంచి బొంరాస్‌పేట వరకు, లక్ష్మీనారాయణపూర్ నుంచి దేవనూరు మీదుగా కొత్తూరు వరకు, బషీరాబాద్ మార్గం, పరిగి నుంచి దోమ, నస్కల్ -వికారాబాద్, మర్పల్లి - కోటపల్లి, బంట్వారం-మర్పల్లి, దౌల్తాబాద్ నుంచి కొస్గి, తదితర రహదారులు దెబ్బతిన్నాయి. దీని అంచనాలు వేసేందుకు ఆయా ఇంజనీరింగ్ విభాగాల అధికారులు కసరత్తులు చేపట్టాల్సి ఉన్నది. వర్షాకాలం ముగిసిన తర్వాత నవంబరులో రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. జిల్లాలో కొకట్ వద్ద కాగ్నా నదిపై వంతెన శిథిలావస్థకు చేరుకుంది. ఇవి కాకుండా పలు చెర్వులు గండిపడ్డాయి. జుంటుపల్లి ప్రాజెక్టు మరమ్మతు, చెర్వుల గండ్లు పూడ్చి వేతకు భారీగా వ్యయం అవుతుంది. జిల్లాలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రహదారులు, వంతెనలు, చెర్వులకు కనీసం రూ.100 కోట్ల పైగానే ఖర్చు కానున్నాయని భావిస్తున్నారు.

## మూడు, నాలుగు రోజులకోసారి మిషన్ భగీరథ నీరు !

- -పైపు లీకై వారం రోజుల గడుస్తున్నా పట్టించుకోని వైనం !!
- -తాగునీటికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- -పత్తాలేని మిషన్ భగిరథ గ్రిడ్ అధికారులు



తాగునీటి కోసం మహిళల ఇబ్బందులు

**పెద్దేముల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు మిషన్ భగిరథ అధికారుల తీరు కనిపిస్తోంది. పై నుంచి మిషన్ భగిరథనీటి సరఫరా సక్రమంగా ఉన్న మద్యలో పైపులు లీకేజై పోవడంతో నీరంతా వృథాగా పోతోంది. ఫలితంగా మిషన్ భగిరథ నీటి సరఫరా సక్రమంగా కాకాఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పెద్దేముల్ మండలం దుగ్గాపూర్ గ్రామ సమీపంలో మిషన్ భగిరథ పైపు లీకై వారం రోజులు గడుస్తున్న పట్టించుకునేనాథుడే లేకుండా పోయారు. దీంతో నీరంతా వృథాగా పోవడం వల్ల దుగ్గాపూర్, మంబాపూర్, కందనెల్లి గ్రామాల ప్రజలకు తాగునీటి గోస తప్పడంలేదు. వర్షాకాలంలో నీరు పుష్కలంగా ఉన్న సరఫరా విషయంలో సంబందిత అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు, నాలుగు రోజులకోసారి మిషన్ భగిరథ నీరు రావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలుచేతిపంపులను ఆశ్రయిస్తున్నారు. పైపులు లీకేజిలైన, నీటి సరఫరా కాకున్న సంబందిత అధికారులు పర్యవేక్షించిన దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు.తాగునీటి కోసం పలుమార్లు ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చేపట్టిన సంబందిత అధికారులకు చీమైన కుట్టనట్లులేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రజలకుతాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్న సంబందిత అధికారులలో చలనం లేకుండా పోయిందని పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన తాగునీటి విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలుడిమాండ్ చేస్తున్నారు.

**మిషన్ భగిరథ గ్రిడ్ ఏఈ ప్రతిభా వివరణ :** పైపు లీకేజై వారం రోజులు గడుస్తున్న మరమ్మత్తులు చేపట్టడంలేదని ఏఈ ప్రతిభాను వివరణ కోరగా వర్షాలుపడుతున్నందున చేయలేదని, రెండు మూడు రోజుల్లో మరమ్మత్తులు చేయిస్తామని అన్నారు.



దుగ్గాపూర్ వద్ద మిషన్ భగిరథ పైపు లీకేజైన దృశ్యం

## అమృత్ భారత్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**-- తాండూరు రైల్వే స్టేషన్‌ను సందర్శించిన దక్షిణ మధ్య రైల్వే డీఆర్‌ఎం గోపాలక్రిష్ణన్**



రైల్వే స్టేషన్‌ను సందర్శించిన దక్షిణ మధ్య రైల్వే డీఆర్‌ఎం గోపాలక్రిష్ణన్

**తాండూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ నిధులతో అమృత్ భారత్ కింద చేపడుతున్న తాండూరు రైల్వేస్టేషన్ అధునీకరణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని దక్షిణ మద్య రైల్వే శాఖ సికింద్రాబాద్ డీఆర్‌ఎం గోపాలక్రిష్ణన్ తెలిపారు. బుధవారం తాండూరు రైల్వేస్టేషన్‌ను ఆయన అధికారులతో కలిసి సందర్శించారు. తాండూరులో అమృత్ భారత్ కింద రూ. 24కోట్లతో చేపడుతున్న రైల్వేస్టేషన్ అధునీకరణ పనులను పరిశీలించారు. స్టేషన్‌లో వేయిటింగ్ హాల్, ఫ్లాట్ ఫారం పునరుద్దీకరణ, ఎస్కలేటర్, లిఫ్ట్, పార్కింగ్ తదితర పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ భారత్ కింద చేపడుతున్న అధునీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబందింత అధికారులను, కాంట్రాక్ట రను ఆదేశించడం జరిగిందని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తిచేసి ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా తాండూరులో రైల్వే ప్రయాణికుల సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని తెలిపారు. ఆయన వెంట రైల్వే అధికారులు, ఉన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**పరిగి ఆగస్టు 20 ప్రభాతవార్త :** పరిగి మండల తహసిల్దార్, కార్యాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ, కార్యాలయానికి వచ్చే ప్రజలకు సానుకూలతతో ఉన్నత సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారం పరిగి నియోజకవర్గంలోని పంచాయతి రాజ్ శాఖ కు సంబంధించిన భవనంలో నూతనంగా ప్రారంభిస్తున్న పరిగి తహసిల్దార్ తాత్కాలిక కార్యాలయాన్ని స్తానిక శాసన సభ్యులు టి. రామ్ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పి నారాయణరెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంబించారు. పూజా కార్యక్రమాల అనంతరం, తహసీల్దారు వెంకటేశ్వరి బాధ్యతలు చేపట్టిన అనంతరం పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ,కార్యాలయంలో అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.. నూతనంగా నిర్మించబోతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.. అసంపూర్తిగా ఉన్న వేయింటింగ్ హాలు నిర్మాణ పనుల పై సంబంధిత అధికారి తో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణం లో ఉండే కొత్త కుంట చెరువును పరిశీలించారు.అనంతరం పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇంటి ప్రొసిడింగ్ పత్రాలను, ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారుఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , ఆర్ డి ఓ వాసుచంద్ర, డి ఎస్ పి శ్రీనివాస్, ఈఈపిఆర్ ఉమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు తనిఖీ చేయాలి : డిఆర్ఓ సంగీత

**రంగారెడ్డి అర్బన్,ఆగష్టు20,ప్రభాతవార్త:-** పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, సంగారెడ్డి జిల్లా పాశమైలారం వంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరిశ్రమలలో భద్రతా పరంగా ప్రమాణాలను తనిఖీ చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డీఆర్ఓ సంగీత అధ్యక్షతన జిల్లా స్థాయి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా ఫైర్ ఆఫీసర్, జీఎం ఇండస్ట్రీస్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, బాయిలర్ ఇన్స్పెక్టర్, బూలాడ్రాగ్, ఫార్మా, ఫార్ములేషన్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఆర్ఓ సంగీత మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పాశమైలారం వంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా తనిఖీలు తెలంగాణ ప్రభుత్వం లేబర్, ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్, ఫ్యాక్టరీస్ విభాగం జారీ చేసిన జీవో ఆర్టీ నెం.331 ప్రకారం జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం, వాటి ద్వారా తక్షణమే



సమావేశంలో మాట్లాడుతూన్న డిఆర్ఓ సంగీత

పరిశ్రమల ఆకస్మిక తనిఖీలు చేపట్టడం, తనిఖీ షెడ్యూల్ రూపొందించి, వెంటనే తనిఖీలు దశల వారీగా నిర్వహించాలని అన్నారు. తొలి దశలో జిల్లాలోని అన్ని కెమికల్ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలను నెలలోపు పూర్తిగా తనిఖీ చేయాలన్నారు. ఫైర్ సేఫ్టీ పనిచేస్తుందా లేదో గుర్తించాలని, ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు, పని గంటలు తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా కార్మికుల భద్రతకై క్రమం తప్పకుండా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మాక్డ్రిల్ నిర్వహించాలని డీఆర్ఓ తెలిపారు. పారిశ్రామిక వాడల్లో పనిచేసే కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఏమైనా ఉల్లంఘనలు, నిరక్ష్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, కార్మికులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పిస్తూ, భద్రతా చర్యలు ఖచ్చితంగా పాటించాలని డీఆర్ఓ ఆదేశించారు.

సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మీ, పీసీబీ ఈఈ వెంకటనర్సు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యాం సుందర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ డి.వాల్యా, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎన్.జీ.వైదేవి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జంగయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : కలెక్టర్ మనుచౌదరి

- -ప్రహరీగోడ నిర్మించి గేట్‌ను ఏర్పాటు చేయాలి
- -సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఆగస్టు 20, ప్రభాతవార్త** శామీర్‌పేట సామాజిక ఆరోగ్యకేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రహరీగోడను నిర్మించి గేట్‌ను ఏర్పాటు చేయాలని, మౌళిక అవసరాలకు నివేధికలు పంపాలని మెడికల్ ఆఫీసర్‌ను మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆదేశించారు. బుధవారం శామీర్‌పేట సామాజిక ఆరోగ్యకేంద్రంను జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో అన్ని విభాగాలను పర్యటించి పరిశీలించారు. అదే విధంగ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మెడికల్ ఆఫీసర్‌కు కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఏమేమి సమస్యలు ఉన్నాయని కలెక్టర్ ఆరా తీయగా ఆసుపత్రి పైకప్పు నుంచి వాటర్ లీకేజీ అవుతుందని, బెడ్స్ కొరత ఉన్నట్లు, వాష్‌రూమ్స్ నిర్వాహణలో లేవని, డ్రైనేజీ సమస్యలు ఉన్నట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ ఆసుపత్రి భవనం పైన నీరు లీకేజీ కాకుండ రేకులతో షెడ్ ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ, బెడ్స్, వాష్‌రూమ్స్ నిర్వాహణకు అవసరమైన నిధులు ఇస్తానని కలెక్టర్ అన్నారు. ఫీవర్ సర్వే జరుగుతుందా అని, డెంగూ కేసులు ఏమైనా ఉన్నాయా అని అడుగగా ఈ నెల



శామీర్‌పేట సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేసిన దృశ్యం

రెండు డెంగూ కేసులు నమోదు అయినట్లు, వారికి చికిత్స అందిస్తున్నామని డాక్టర్ వివరించారు. ల్యాబ్, లేబర్ రూమ్, స్టోర్ రూమ్ అన్ని విభాగాలను కలెక్టర్ తిరిగి పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్‌ను కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, డిసిహెచ్ ఎస్.సునీత, మెడికల్ ఆఫీసర్ శివకిరణ్, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తచెరువు అలుగు పారడంతో నీట మునిగిన కాలనీ

**పరిగి ఆగష్టు 20 ప్రభాతవార్త** వికారాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు పరిధిలోని కొత్త చెరువు వాగులతో నిండుకుని అలు గు పారుతుంది. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి బుధవారం ఉదయం వరకు పరిగిలోని సాయి రాం నగర్ కాలనీ నీట మునిగింది. దాదాపు రెండు మూడు గంటలు పరిగి వికారాబాద్, మంచనపల్లి గ్రామాలకు వాహనం రాకపోకలకు అంతరాయం కలిగింది. చెరువు కట్ట ఎత్తు పెంచేలా చర్యలు తీసుకోవాలని, కాలనీ వాసులు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు.





## వర్షపు నీరు కాదు.. రైతు కంట కన్నీరు

- -ఎడతెరిపి లేని వర్షం..ఆగమాగం
- -వర్షపు నీటిలో మునిగిన వరిపంట
- -నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మొర



వర్షపు నీటికి జలమయమైన వరి పైర్లు.

**నందిగామ ఆగష్టు 20 ప్రభాతవార్త** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నందిగామ మండల కేంద్రం పరిధిలో ఉన్న చెన్నయ్య చెరువు అలుగు పారడంతో వ్యవసాయ పంట పొలాలన్నీ జలమయమయ్యాయి. ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని , అప్పులు చేసి నాటిన వరి పైరు వర్షపు నీట మునగడంతో ఆ రైతులకు అరణ్య రోదనే అయింది. చేను చేరువై.. గుండె బరువై రైతులు చేన్నగల నరసింహులు, శివగళ్ళ యాదయ్య, షేక్ నాయక్, చుట్టుపక్కల రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలీ రెవెన్యూ అధికారులను మొరపెట్టుకుంటున్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ .. గిరిజన మహిళ మృతి

**నందిగామ ఆగష్టు 20 ప్రభాతవార్త** నందిగామ మండలం సిడితాండ గ్రామపంచాయతీ పరిధిలో 44 వ బైపాస్ జాతీయ రహదారి కల్వర్టు వంతెన వద్ద మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో తాటిగడ్డ తండాకు చెందిన జటావత్ చాందిని (56) మృతి చెందినట్లు తాండవాసులు తెలిపారు. ప్రతిరోజు అయ్యప్ప స్వామి దేవాలయ పరిసరాల్లో కూరగాయలు అమ్మి ఇంటికి తిరిగి వస్తూ రోడ్డు దాటే క్రమంలో ప్రమాదం సంభవించిందని విచారం వ్యక్తం చేశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దుర్ఘటనతో తాటి గడ్డ తండాలో తీవ్ర విషాదం అలుముకుంది

## గణేష్ మండపం ఏర్పాటుకు శంకుస్థాపన



గణెష్ మండపం కోసం స్థల పరిశీలన చేస్తున్న శివాజి నగర్ వాసులు

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 20, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరి గూడ మండల కేంద్రంలోని శివాజి నగర్‌లో గణెష్ మండలం ఏర్పాటుకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు చేసి గణష్ పండపాన్ని ఏర్పాటు చేసి పూజ కార్యక్రమాలు చేసేందుకు సిద్దంగ ఉంచారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య, నర్సింగరావు, బస్వరాజు, మురళి, శేఖర్, మల్లేష్, శంకర్, స్వామి, మహెష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్‌పై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ కిరణ్‌కుమార్‌రెడ్డి

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 20, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరి గూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుదవారం ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంఈఓ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఇదివరకు చదువుకుని మానెసిన విద్యార్థులను గుర్తించి వారికి మళ్లి చదవును బోదించేందుకు ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని ఆయన పెర్కొన్నారు. గ్రామాలలో గల ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు చదువుకునేల చూడాలని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఏపిఎం హారి పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

**ఘట్‌కేసర్, ఆగష్టు 20, ప్రభాతవార్త:** వినియోగదారులకు అవసరమైన నాణ్యమైన, అందుబాటు ధరలో దుస్తులను అందించాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని స్టేట్‌బ్యాంక్ ఎదురుగా లింగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయలక్ష్మి క్లాత్ స్టోర్‌ను బుధవారం ప్రారంభోత్సవం చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు విచ్చేసి దుకాణ ప్రారంబోత్సవంలో పాల్గొని లింగంకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ పరిసర ప్రజలు దుస్తులు కొనుగోలు చేయడానికి నగరం వైపుకు వెళ్తున్నారని ఇక్కడ అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన ధరల్లో వస్త్రాలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈసందర్భంగా దుకాణం యాజమాని లింగం విచ్చేసి నాయకులను సన్మానించి మిఠాయి తినిపించారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్, మాజీ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, సొసైటీ డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ డైరక్టర్ చిల్కూరి మచ్చేంధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బండారి అంజనేయులు, షేక్ జహంగీర్, మున్సిపల్ కాంగ్రెస్, బిజెపి అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శులు బర్ల రాధాకృష్ణ, చెల్లక శ్రీధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు విబి.వెంకటనారాయణ, రాజబోయిన రాంచందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ ఆలయంలో మాజీ మంత్రి పూజలు



కోటమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి.

**మహేశ్వరం,ఆగస్టు 20 ప్రభాతవార్త :** మహేశ్వరం పట్టణ కేంద్రంలోని గడికోటలో వెలసిన కోట మైసమ్మ ఆలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి బుధవారం సాయంత్రం కోట మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక దేవాలయ కమిటీ సభ్యులు, కోట మైసమ్మ ఆలయ నిర్వాహకులు సబితాఇంద్రారెడ్డికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పి. అంబయ్య యాదవ్, చంద్రయ్య ముదిరాజ్, ఎం.నవీన్, కె. ప్రభాకర్‌తో పాటు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## కెటిఆర్ చేతుల మీదుగా సిడి పాటలు విడుదల



కేటీఆర్ చేతుల మీదుగా పాటల సీడీ విడుదల

**తలకొండపల్లి ఆగస్టు 20, ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల గ్రామానికి చెందిన పీటి మల్లేష్ పోచమ్మ బోనాల సందర్భంగా తను రాశి పాడిన బోనాల పండుగ పాటల సీడిని బుధవారం నాడు కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైదరాబాదులోని తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు చేతుల మీదుగా సిడిని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పీటి మల్లేష్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్, నాయకులు యాదగిరి బాలకృష్ణ స్వామి లక్ష్మీ శంకర్ నాయక్ నాయకులు యాదగిరి బాలకృష్ణ స్వామి లక్ష్మీ శంకర్ నాయక్ వెంకటయ్య హరికృష్ణ తదితరులు ఉన్నారు.

# కొత్త మద్యం పాలసీ..

**-సిండికేట్ నిర్వాహకుల ఆసక్తి**
**-షెడ్యూల్ వెలువడక ముందే వ్యాపారుల హల్‌చల్**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** సరిగ్గా రెండేళ్ల క్రితం మద్యం వేలం పాట జరిగింది. అప్పట్లో నిర్ణీత గడువు ముగియక రెండు మాసాల ముందే టెండర్లు పిలిచారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా అప్పట్లో ముందస్తు టెండర్లు నిర్వహించారు. డిసెంబరు తర్వాత మద్యం అమ్మకాలు చేపట్టారు. అనంతరం కొద్ది రోజులకే కాంగ్రెస్ హయాంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. ఇటీవల మళ్లీ మద్యం టెండర్లపై అప్పుడే ప్రచారం ఊపందుకుంది. టెండర్ల గురించి ప్రభుత్వం నుంచి ఇంకా షెడ్యూల్ విడుదల కాకుండానే సిండికేట్ వ్యాపారులు హల్‌చల్ చేస్తున్నారు. రెండేళ్ల క్రితం టెండర్ ధరఖాస్తు రూ.2 లక్షలు నిర్ణయించారు. రెండేళ్ల కాలపరిమితి ముగిసింది. ఈసారి రూ.3 లక్షలు నిర్ణయం మూడేండ్ల పాటు కాలపరిమితి ఉంటుందని సిండికేట్ వ్యాపారులు ప్రచారం చేస్తున్నారు. కొత్త మద్యం పాలసీపై ప్రభుత్వం నుంచి ఎలాంటి నిబంధనలు వెలువడలేదని అధికారులు చెబుతున్నారు. వికారాబాద్ జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 59 మద్యం దుకాణాలు ఉన్నాయి. తాండూరు, పరిగి, కొడంగల్, వికారాబాద్ సర్కిళ్లలోని మద్యం దుకాణాలకు వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు టెండర్లు వేశారు. జిల్లాకు చెందిన ఇద్దరు బడా వ్యాపారులు మద్యం దందాను శాసిస్తున్నారు. ఒక సిండికేట్ వ్యాపారి పరిధిలో 999 దరఖాస్తులు సేకరించి ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్, ఉమ్మడి మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో టెండర్లు వేశారు. అయితే, వారికి 20 షాపులకు మించి టెండర్లలో దక్కలేకపోయింది. మరో సిండికేట్ వ్యాపారి పరిధిలో 555 దరఖాస్తులు సేకరించి టెండర్లు వేశారు. ప్రతి దరఖాస్తుదారు వద్ద నుంచి 2 లక్షలను తీసుకుని డీడీలు అందజేశారు. తమ సిండికేట్ పరిధిలో ఉన్న వారికి లక్కీ డ్రాలో మద్యం షాపులు రాకున్నా వారందరికీ వాటాలు ఇచ్చారు. మద్యం కొనుగోలు కోసం మరో లక్ష రూపాయల వరకు తీసుకున్నారు. నాలుగేండ్ల క్రితం పరిగి సిండికేట్ వ్యాపారి పరిధిలో తక్కువ టెండర్లకే ఎక్కువ షాపులు రావడంతో ఒక్కో దరఖాస్తుదారునికి నెలకు రూ.25 నుంచి 30 వేల వరకు చెల్లించారు. రెండేండ్ల తర్వాత వారి డిపాజిట్ అమౌంట్‌కు అదనంగా కలిపి వారికి అందజేశారు. ఐదు రూపాయల వడ్డీ ప్రకారం వారికి అందడంతో అత్యాశ పెరిగి చాలామంది సదరు సిండికేట్ వ్యాపారి పరిధిలోనే రెండేండ్ల క్రితం ఎక్కువ దరఖాస్తులు వేశారు. కానీ టెండర్ల తక్కువ షాపులు రావడంతో తీవ్ర నిరాశకు గురి కావాల్సి వచ్చింది. ఒక్కో దరఖాస్తుదారునికి ప్రతినెలా రూ.10 వేల వరకే చెల్లించారు. పరిగి ప్రాంతానికే చెందిన ఇద్దరు సిండికేట్ వ్యాపారులకు ధీటుగా ఈసారి తాండూరు నుంచి కూడా పెద్ద సిండికేట్ వ్యాపారి ఎక్కువ మొత్తంలో టెండర్లలో పాల్గొని షాపులు కదుపుతున్నారు. ఈసారి ఇతర ప్రాంతాల వారికి తాండూరు షాపులు వస్తే వాటిని స్థానికులకే వెండేలా ఒత్తిడి పెంచాలని చూస్తున్నారు. ఇలా ఉండగా టెండర్ల గడువు సమీపిస్తున్న కొద్దీ మద్యం వ్యాపారుల్లో అత్యాశ పెరిగిపోయింది. గత నెల రోజులుగా ఎంఆర్‌పీ కంటే రూ.20 అదనంగా తీసుకుంటున్నట్లు సమాచారం. జిల్లాలో పలు షాపుల్లో ఈ దందా నిరాటంకంగా సాగుతోందని తెలిసింది. ఎక్సైజ్ అధికారులు దాడులు చేసిన దాఖలాలు చాలా తక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా మందు బాబులు ఎంఆర్‌పి కోసం ప్రశ్నించలేని పరిస్థితి. ఒకవేళ గొడవ చేస్తే తమ పరువు పోతుందన్న భయంతో చాలా మంది వెనకంజ వేస్తున్నారు. పోలీసు, ఎక్సైజ్‌శాఖ అండదండలు పుష్కలంగా ఉండటం వల్ల తాము నిలదీయలేమని పలువురు మందు బాబులు వాపోతున్నారు.

## పంచుకోవడంలోనే ఉంది నిజమైన ఆనందం : ట్రస్ట్ నిర్వహాకుడు సుధీర్

**- అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అధికారులు**



పేదలకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్, నిర్వహాకులు సుధీర్ తదితరులు.

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త :**
ఉన్నంతలో పంచుకోవడంలోనే ఉంది అసలైన ఆనందం... అంటూ వారంలో 5 రోజులు ఆకలి లేని సమాజం కోసం తన వంతు ప్రయత్నంగా మొగిలిగిద్ద గ్రామానికి చెందిన సుధీర్ శ్రీ బాలాజీ క్రిపాట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 4 రోజుల నుంచి శ్రీ బాలాజీ క్రిపా ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహకులు గజరాజ సుధీర్ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా బుధవారం సహితం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన సుధీర్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుధీర్ చేస్తున్న మంచి పనిని చూసి అభినందించి రోగులకు, వారి సహాయకులకు అన్నదానం చేశారు. ఇదేవిధంగా ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, మునుమ్ముందు తమ వంతు సహాయ సహకారాలు కూడా మీకు ఉంటాయని ఎమ్మెల్యే నిర్వహకుడికి హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహకులు సుదీర్ మాట్లాడుతూ... ప్రతి వారంలో 5 రోజుల పాటు అన్నదానం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మొదటగా స్థానిక బస్టాండ్‌లో ఏర్పాటు చేద్దామనుకున్నామని, కానీ షాద్‌నగర్ ఏసీపీ, సీఐ, ఇతరుల సహాల మేరకు ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వృత్తి రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన పుట్టిన ప్రాంతానికి తన వంతు సహాయం అందజేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు మధ్యాహ్నం 12.30కు ప్రారంభమయ్యే అన్నదానంలో సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో సహితం ఇదేవిధంగా కొనసాగిస్తామని, ఇందుకు సహకరిస్తున్న ఎమ్మెల్యేకు, అధికారులకు, తోటి మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. దాతలు సైతం ముందుకు వచ్చి సహకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్ కుమార్, యాదయ్య, రాకేష్, సత్యనందం, శ్రీధర్, దీపిక, శేఖర్ తదితరులు ఉన్నారు.

## రాజీవ్‌గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయం

**ఘట్‌కేసర్, ఆగష్టు 20, ప్రభాతవార్త:** దేశాన్ని ఐటీ రంగం వైపు తీసుకెళ్లి రాజీవ్‌గాంధీ విప్లవాత్మక మార్పులు తెచ్చారని ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో బుధవారం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ 81వ జయంతిని నిర్వహించారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీచైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్, మహేశ్‌గౌడ్‌తో పాటు పలువురు మాజీప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాళ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాజీవ్‌గాంధీ అమలు చేసిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. రాజీవ్‌గాంధీ ఆశయాలకు అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలోని వివిధ వార్డులలో నాయకులు రోగులకు పండ్లు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, వెంకట్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరక్టర్ చిల్కూరి మచ్చేంధర్‌రెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సొసైటీ మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు మీసాల సుధాకర్‌రావు, గంగి శంకర్, మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం.ఎ.ఫారూఖ్, జిల్లా కార్యదర్శి ఎం.ఎ.రహమాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, నాయకులు ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, పి.శశిధరణ్, నార్ల మల్లేశ్‌యాదవ్, సల్మాన్‌ఖాన్, గోదా గణేశ్, శివ, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎదులాబాద్‌లో**
శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందని కీసరగుట్ట డైరక్టర్ సామల అమరేందర్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్‌లు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో బుధవారం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ 81వ జయంతిని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.ఇక్బాల్, సొసైటీ మాజీ డైరక్టర్ జవాజి సత్తయ్య, మాజీ వార్డు సభ్యులు మెట్టు రమేశ్, నీటిసంఘం మాజీ అధ్యక్షులు సింగారం సుక్కయ్య, ఇందిరమ్మ కమిటటీ సభ్యులు బింగి రాజేందర్‌గౌడ్, బొంత రాజిరెడ్డి, సాంబ రమేశ్, గిరి, బసవయ్య, కె.కృష్ణ, జి.జంగయ్యయాదవ్ పాల్గొన్నారు.

**...ఘణాపూర్ గ్రామంలో...**
ఘణాపూర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతిని నిర్వహించారు. పవర్‌గ్రిడ్ వద్ద జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ విచ్చేసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. మాజీ సర్పంచులు నానావత్ రూప్‌సింగ్‌నాయక్, బద్దం గోపాల్‌రెడ్డి, వూరేడి వెంకటేశం, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, మేడ్చల్ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు గుర్జకుంట నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల జాతర ప్రారంభోత్సవానికి తరలిరావాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 20, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పనుల జాతర ప్రారంభోత్సవానికి ప్రజలు తరలిరావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధిహామీ పథకంలో బాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత అంకితభావంతో ప్రజల ను బాగస్వామ్యం చేయడానికి ఈ నెల 22న గ్రామీణ ప్రాంతాలలో పలు అభివృద్ధి ప నులు ప్రారంభించడానికి ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, స్వచ్ఛభారత్ మిషన్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల సమన్వయంతో పనుల జాతర -2025 కు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే నూతన గ్రామపంచాయతి భవనాల నిర్మాణాలకు, అంగన్వాడి భవనాల నిర్మాణాలకు, స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ్) ద్వారా నిర్మించే ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్, సగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారుల నిర్మాణం, సీఆర్‌ఆర్ నిధులతో కొత్తగా చేపట్టి పనులకు శంకుస్థాపనలు చేయించడం.ఇప్పటికే పూర్తయిన గ్రామపంచాయతి భవనాలు, అంగన్వాడి భవనాలు, గ్రామీణ రహదారుల, సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి ప నుల ప్రారంభోత్సవానికి ఏర్పా టు చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి - ఉపాధి భరోసా క్రింద చేపట్టి పలు జీవనోపాధి అభివృద్ధి ప నులు స్వయం సహాయక మహిళలకు పశువుల కొట్టాల నిర్మాణం, కోళ్ల షెడ్లు నిర్మాణం, గొర్రెల షెడ్ల నిర్మాణం, కొత్త వ్యవసాయ బావుల నిర్మాణం, పండ్ల తోటల పెంపకం, వానపాముల ఎరువుల తయారీ నిర్మాణం, అజోలా పిట్ల నిర్మాణం లాంటి ప నుల మంజూరీ ఉత్తర్వుల ు సమావేశంలో లబ్ధిదారులకు అందించడం జరుగు తుందని తెలిపారు.

## చేర్యాలలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

**నంగునూరు, ఆగష్టు 20,ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డికి అందాల పోటీమీద పెట్టిన శ్రద్ధ యూరియా మీద లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియ కొరతతో రైతులు నానా అవస్థలు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకర్ణుడిల నిద్రిస్తుందన్నారు. రుణమాఫి పేరిట రైతులను ఎంతకాలం ఉసురు పోసుకుంటావని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కులేదన్నారు.51సార్లు డిల్లీ వెళ్లిన రేంత్‌రెడ్డి యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందు చూపులేదని ధ్వజమెత్తారు. వెంటనే రైతులకు యూరియా అందించకపోతే ఉద్యమాన్ని తీవ్రవతరం చేస్తామని హెచ్చరించారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), ఆగస్టు 19, ప్రభాతవార్త :**
నాట్లేసి 2 నెలలు అవుతున్నా ఇంతవరకు యూరియా దొరకపోవడంతో రైతులు రోడ్డెక్కి రాసారోకో నిర్వహించారు. బుధవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధి లోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది, రైతు లను పట్టించుకోకుండా రాజ్యమేలుతున్న ప్రభుత్వాలు బుద్ధిని మార్చుకొని యూరియా కొరత లేకుండా సకాలంలో అందించాలని ప్రభుత్వం రైతులు కోరారు. రోడ్డుపై ధర్నా చేస్తున్న క్రమంలో వాహనాలు అధికంగా ఆగిపోవ డంతో దుబ్బాక సీఐ శ్రీనివాస్ అక్బర్ పేట భూంపల్లి ఎస్సై హరీష్ చొరవ తీసుకొని రైతులకు సర్ది చెప్పడంతో ధర్నాను విరమించుకున్నారు.

## షాపూర్‌లో నీట మునిగిన పంటల పరిశీలన

**నాగల్‌గిద్ద, ఆగస్టు 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని షాపూర్‌లో ఇటీవల కురుస్తున్న వర్షాలతో పంటలు నీట మునగడంతో బుధవారం మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌చారి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి మైపాల్‌తో కలిసి పంటలను పరిశీలించారు. పత్తి, సోయబీన్ పంటలు నీట మునగడంతో రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పంట ఎదుగుదలకు తగు చర్యలు తీసుకుంటే పంట దిగుబడి తథ్యమన్నారు.

## ప్రతి ఒక్కరూ చదువుకునేలా ప్రోత్సహించాలి : ఎంఇవో

**కొండపాక, ఆగస్టు 20, ప్రభాతవార్త :** గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి వారు చదువుకునేలా ప్రోత్సహించాలని ఎంఈఓ బచ్చలి సత్తయ్య సూచించారు. బుధవారం కుకునూరుపల్లి పాఠశాలలో ఉల్లాస్ కార్యక్రమం పై ఉపాధ్యాయులకు, వివోఎలకు మండలస్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకునేలా అందరం కలిసి పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. గ్రామస్థాయిలో మహిళ సంఘాల సభ్యులతో కలిసి అంద రిని అక్షరాస్యులుగా తయారుచేయాలన్నారు. చదువు మధ్యలో నిలిపివేసిన వారికి పై చదువులు చదవడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### నిరక్షరాస్యులకు విద్యాబోధన : ఎంఇవో

**మర్కుక్, ఆగస్టు 20 (ప్రభాతవార్త):** నిరక్షరాస్యులకు సాయంత్రం వేళ విద్యాబోధన ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యాధికారి వెంకటరాములు తెలిపారు. బుధవారం పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు, డ్వాక్రా మహిళలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్లుగా రామకృష్ణారెడ్డి, భూపతిరెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1666 మంది నిరక్షరాస్యులను గుర్తించగా 136 మంది విద్యావలంటీర్లను గుర్తించామన్నారు. పది మందికి ఒక వలంటీర్ చొప్పున గ్రామంలో సెంటర్లు ఏర్పాటుచేసి సాయంత్రం వేళ విద్యాబోధన అందిస్తామన్నారు. మండల స్థాయిలో శిక్షణ పొందిన వారు గ్రామ స్థాయిలో శిక్షణ వాలంటీర్ టీచర్లకు బోధన మెలకువలు వంద రోజులు 200 గంటల సమయంలో ప్రాథమిక అక్షరాస్యత సాధించాలని కోరారు. దీనికి సంబంధించి లెర్నింగ్ మెటీరియల్ గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన కేంద్రాలకు అందజేసి సెప్టెంబర్ 8న అక్షరాస్యత దినోత్సవం రోజు నుండి ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

## ఘనంగా పోచమ్మ, మైసమ్మ బోనాలు.

**మహేశ్వరం, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి. తదితరులు.

మహేశ్వరంలో పోచమ్మ, మైసమ్మ బోనాలను ప్రజలు కనుల పండువగా కనుల పండువగా జరుపుకున్నారు. మైసమ్మ, పోచమ్మ దేవత మూర్తులకు బుదవారం ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ గడికోట బోనాల మహోత్సవంలో దేప బాస్కర్‌రెడ్డి పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...అమ్మవారి దయతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండే రాష్ట్రంలోని రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. బోనాల పండుగను అత్యంత వైభవంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. బోనాల కోసం రాష్ట్రం ప్రభుత్వం కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేలా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలపై ఆ దేవతల దీవెనలు మెండుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్, యాయ్య, శివ, గంగా ఆలయ కమిటీ చైర్మన్ కుమార్, లాజర్, తిరుపతయ్య, జంగయ్య, సుధాకర్, నరసింహాచారి, హరికృష్ణ, నారాయణ, బాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నివేధిక అందిన వెంటనే తగు చర్యలు : కమిషనర్ జ్యోతి

**శామీర్‌పేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**



తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో కాలనీ రోడ్డు కబ్జా సమస్యపై మేనేజర్, టిపిఓతో సమీక్షించిన మున్సిపల్ కమిషనర్ ఎంఎస్ఆర్ జ్యోతి దృశ్యం

తూంకుంటలోని రెడ్డి కాలనీ రోడ్డు సమస్యపై న్యాయసలహా కొరకు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌కు పంపటం జరిగిందని, ఆ న్యాయ సలహా అందిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎస్ఆర్ జ్యోతి పేర్కొన్నారు. ఈ నెల రోడ్డు కబ్జా,సమస్యపై తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద, జిల్లా కలెక్టరేట్ వద్ద కాలనీ బాధితులు ఆందోళన వ్యక్తం చేయటంతో దీనికి మున్సిపల్ కమిషనర్ స్పందించి దీనిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎంఎస్ఆర్ జ్యోతి మాట్లాడుతూ ఈ నెల 19న వివిధ పత్రికల్లో రోడ్డు కబ్జాను తొలగించాలి..కాలనీ రోడ్డు కబ్జా, కాలనీ రోడ్డును కాపాడండి అంటూ పలు దినపత్రికల్లో శీర్షికలు వెలువడటంతో కమిషనర్ స్పందించారు. ఈ సందర్భంగ కమిషనర్ జ్యోతి పేర్కొంటూ తూంకుంట పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయి లో పరిశీలన చేయగా పత్రాలను పరిశీలించగ స్థలం వివాదంలో ఉన్నందున ఇరు వైపుల వారు కోర్టును ఆశ్రయించినందున కోర్టు కేసులు ఉన్నందున ఇటి విషయంపై మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌కు న్యాయ సలహా కొరకు పంపటం జరిగిందని, స్టాండింగ్ కౌన్సిల్ న్యాయ సలహా అందిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ జ్యోతి స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కమిషనర్‌తో పాటు మున్సిపల్ మేనేజర్ శ్రవణ్‌కుమార్, టిపిఓ శ్రీధర్ పాల్గొన్నారు.

### బెటింగ్ భూతంపై ప్రదాని నరేంద్రమోడీ సర్జికల్ స్ట్రైక్ : బొక్క నర్సింహారెడ్డి

**మహేశ్వరం, ఆగస్టు 20 ప్రభాతవార్త :** బెట్టింగ్ వల్ల యుతవ భవిష్యత్తు ప్రమాదంలో పడకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో అవినీతి, అక్రమాల కు అడ్డుకట్ట వేస్తూ దేశ భవిష్యత్తు, రక్షణలో ప్రదాని మోదీ మరో ముఖ్యమైన అడుగువేశారని తెలిపారు. బెట్టింగ్ రూపంలో జరుగుతున్న అక్రమ వ్యవహారాలకు అడ్డుకట్ట పడటంతో పాటు చట్టబద్ధమైన వ్యవస్థతో పారదర్శకత పెరుగుతుందని అభిప్రాయప డ్డారు. ఈ బిల్లును దేశ ప్రజలు హర్షిస్తారని, ప్రధాన మంత్రి నరేం ద్రమోడీ తనదైన శైలితో తీసుకున్న ఈ కీలక నిర్ణయం దేశ యువ తకు రక్షణ కలిగించేలా విధంగా ఒక సర్జికల్ స్ట్రైకా జరిగిందన్నా రు.సమాజంలో వ్యసనాల బారిన పడుతున్న యువతను కాపాడ బోతుందని, క్రీడల గౌరవాన్ని కాపాడుతుందని కొనియాడారు.

## ఈదమ్మ పోచమ్మ దేవాలయంలో శంకుపూజ



**అత్తాపూర్ ఆగస్టు20,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ గ్రామంలో కొలువై ఉన్న అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ,పోచమ్మ, దేవాలయంలో శంకు పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి సంబంధించిన శంకు పూజ కార్యక్రమాలు బుధవారం, వేద పండితులు శ్రీశ్రీశ్రీ రేవల్ల రాజుశర్మ నిర్వహించారు. ఈ మహోత్తర కార్యక్రమానికి వెసేల్ల గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత శివానంద్ రెడ్డి,దయానంద్, మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిది జయప్రకాష్,మాజీ కౌన్సిలర్ డేవిడ్ దయానంద్,అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు జీ.బాబురావు రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు లలిత్ వర్రీ,రగడంపల్లి శ్రవణ్,పెండ్యాల శ్రీధర్, రజినీకాంత్ గౌడ్,దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు చుట్టుపక్కల కాలనీలు బస్తిల వాసులు,పేద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శంకు పూజ అనంతరం మహిళలు మంగళ హారతులు పట్టారు. అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

### వంద శాతం అక్షరాస్యత సాధించే దిశగా పని చేయాలి : ఎంఈఓ శంకర్ రాథోడ్

**అత్తాపూర్ ఆగస్టు20,ప్రభాతవార్త :**



వంద శాంతం అక్షరాస్యత సాధించే దిశగా పని చేయాలని ఎంఈఓ శంకర్ రాథోడ్ పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్‌లోని మండల వనరుల కేంద్రంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా విలేజ్ రిసోర్స్ పర్సన్స్‌లకు ఎఈఓ శంకర్ రాథోడ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండలంలో 100శాతం అక్షరాస్యత సాధించే లక్ష్యంతో రిసోర్స్ పర్సన్‌లు అందరూ కృషి చేయాలని సూచించారు.ఇచ్చిన లక్ష్యాన్ని మేరకు నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం మండల రిసోర్స్ పర్సన్‌లు శ్రీనివాస్ రెడ్డి, అల్లవెల్లి,ఉల్లాస్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ఎలా నిర్వహించాలో వివరించారు. కార్యక్రమంలో విఆర్‌పిలు రవిందర్‌రెడ్డి,రాజు,శ్రీనివాస్,క్రిష్ణలు,జిహెచ్‌ఎంసి ఆర్‌పిలు, పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినాన్ని జయప్రదం చేద్దాం..

**శంకర్‌పల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:**
పిఆర్టీయూ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పిలుపు మేరకు సెప్టెంబర్ 1న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న "పెన్షన్ విద్రోహ దినం – సిపిఎస్ రద్దు ధర్నా"కు అవగాహన కల్పించేందుకు రంగారెడ్డి జిల్లా పిఆర్టీయూ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి శంకర్‌పల్లి మండలానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎస్ గోడపత్రికను ఆవిష్కరించారు. సిపిఎస్ రద్దు కోసం పిఆర్టీయూ, సిపిఎస్ సంఘం గత ఎన్నో సంవత్సరాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నారని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హక్కులను రక్షించుకోవడంలో అందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అక్బర్, స్థానిక ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ, మండల తహసిల్దార్ కార్యాలయం ఆర్ఐ తేజ, పిఆర్టీయూ టీఎస్ శంకర్‌పల్లి మండల శాఖ అధ్యక్షులు మాణిక్యం, ప్రధాన కార్యదర్శి కె. బాల్ రాజ్, మండల అధ్యక్షుడు రాములు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి. రాములు, ఆరిఫ్ పాషా, మహిళా ఉపాధ్యక్షురాలు రమ, జిల్లా కార్యవర్గ సభ్యులు రవికాంత్ రెడ్డి, మల్లేశం, మల్లికార్జున్, సిపిఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు తాహెర్ అలీ, ఉపాధ్యాయులు సదాలక్ష్మి, జ్యోతిర్మయి, హేమలత, మున్వర్ సుల్తానా, గాయత్రి, వీరేశం, వెంకటేశ్వర్ రావు, సుధాకర్, హరికుమార్, శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ గౌడ్, సంతోష, ప్రణీత, అన్నపూర్ణ, గీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ


మెదక్ పల్లి లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేస్తున్న గ్రామస్తులు

**తలకొండపల్లి ఆగస్టు 20 ,ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం నాడు ప్యాడ్లు పంపిణీ చేశారు. మెదక్ పల్లి గ్రామానికి చెందిన శానా మోని యాదయ్య నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యానికి గురై మృతి చెందాడు. ఆయన 4వ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆయన కుమారుడు మాజీ ఉపసర్పంచ్ షానముని నరేష్ రాజ్ ఆధ్వర్యంలో ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ తన తండ్రి పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, నేటి యువతకు ఎంతో ఆదర్శం కావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారులు సానముని నరేష్ రాజ్, శ్రీకాంత్ రాజ్, శివరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు కాత్యాయిని, కవిత, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు దరువుల శంకర్, గ్రామస్తులు ఈశ్వర్ గౌడ్ మాధవులు భూపాల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుకు బానిస కావొద్దు
### -తాండూరు డిఎస్పీ బాలక్రిష్ణారెడ్డి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తాండూరు డిఎస్పీ

**యాలాల ఆగస్టు 20,ప్రభాతవార్త :** యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని తాండూరు డిఎస్పీ బాలక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. బీడి, సిగరెట్,గంజాయి,కొకాయిన్ వంటి డ్రగ్స్ యువత జీవితాలను నిర్వీర్యం చేసి నిండు జీవితాలను సర్వనాశనం చేస్తాయని ఆయన హెచ్చరించారు. బుధవారం యాలాల మండలంలోని కోకట్ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో షీ టీం ఆధ్వర్యంలో పలు అంశాలపైఅవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాండూరు డిఎస్పీ పిల్లలకు ఆయా అంశాలపై అవగహన కల్పించారు. ముఖ్యంగా మహిళల,చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రమాదంలో ఉన్నప్పుడు పోలీసులను ఆశ్రయించాలని ఆయన సూచించారు.ఆపదలో ఉన్నప్పుడు 100,181 డైల్ చేసి పోలీసుల సహాయం పొందాలని డిఎస్పీ సూచించారు. బాల్యంలో వివాహాలు ఆరోగ్యానికి మంచిదికాదని తెలిపారు.బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి భాద్యత అని డిఎస్పీ గుర్తుచేశారు.ముఖ్యంగా వర్షాకాలంలో కరెంటు స్థంబాలను,ట్రాన్స్ ఫార్మర్లను ముట్టుకోకూడదని ఆయన తెలిపారు.కాల్వలు,నదులు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో షీటీం ఎస్ఐ,ఎఎస్ఐ,పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## షాపులలో సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలి
### -ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి


ఎరువుల రికార్డులను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి

**దుద్యాల్, ఆగష్టు 20, ప్రభాతవార్త:**
నానో (లిక్విడ్) యూరియా, డిఏపి ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణదారులకు పలు సూచనలు చేశారు. రైతులకు నానో యూరియా, డిఏపి ల వినియోగం గురించి అవగాహన కల్పించాలని సూచించారు. రవ్వల రూపంలో ఉన్న యూరియా బస్తాలకు రైతులు ఎక్కువగా అలవాటు పడి ఆసక్తి కనబరుస్తున్నారని, బస్తాల రూపంలో ఉన్న యూరియా కంటే నానో లిక్విడ్ యూరియా వల్ల రైతుకు ఎక్కువగా ప్రయోజనం కలుగుతుందన్నారు. గుళికల రూపంలో ఉండే యూరియా రైతు పొలంలో చల్లడం వల్ల 30 శాతం మొక్కకు అందుతుందని మిగతా 70% వృధా అవుతుందని అన్నారు.నానో యూరియా పొలంలో పిచికారి చేయడం వల్ల డెబ్బై శాతం మొక్కకు అందుతుందని 30 శాతం మాత్రమే వృధా అవుతుందన్నారు. కాబట్టి రైతులు నానో యూరియా ను ఎక్కువగా వినియోగించాలని సూచించారు. వ్యాపారులు గుళికల ఎరువులతో పాటు నానో యూరియా డిఏపిలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, కొడంగల్ డివిజన్ ఏడిఏ శంకర్ రాథోడ్, మండల వ్యవ సాయ అధికారి నాగరాజు, రైతు సేవ కేంద్రం నిర్వాహకుడు ఫరీద్ పాల్గొన్నారు.


రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంచాల మండలంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఆరుట్ల నోముల తదితరులు


మాట్లాడుతున్న కొండపురం గోపాల్


కేశంపేట మండల కేంద్రంలో రాజీవ్ గాంధీకి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,తదితరులు


తలకొండపల్లిలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


దేవరయాంజాల్‌లో రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకుల దృశ్యం


మూడుచింతలపల్లి మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతితో చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకుల దృశ్యం

## రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

**మంచాల మండలంలో..**
**మంచాల ఆగస్టు 20 ప్రభాతవార్త:** ఐటీ విప్లవ పితామహుడు, రాజీవ్ గాంధీ అని ఆధునిక భారత రూపకల్పన కోసం ఆయన విశేషంగా కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను మంచాల మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య,దాసరమోని రమేష్, నోముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు పల్లాటి రవీందర్,కందకట్ల ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ లు అనంగల్ల యాదయ్య, వల్లూరి ముత్యమయ్య, మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్, పాశం వెంకటేష్, పంబాల బుగ్గరాములు, జైపాల్ రెడ్డి, చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ,మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, తలారి కృష్ణ, పల్లాటి జంగయ్య, గంట కృష్ణ, రియాజ్, కసరమోని జంగయ్య, పల్లాటి బాలయ్య, ఉడుతల లక్ష్మయ్య, మేగవత్ లక్ష్మా, లచ్చురెడ్డి, తవిటి యాదగిరి, ఎన్నిదుల మహేష్, ఆర్ల శ్రీకాంత్, కసరమోని రాజేష్ యాదవ్, ఆరుట్ల యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్, నోముల యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మాధరమోని హరీష్, భాస్కర్, రైనా, మంకు ప్రవీణ్,చీరాల జంగయ్య, ఎండి అష్రఫ్, ప్రశాంత్ రవి రమేష్ కావలి కుమార్ సుంకరి దానయ్య పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో..**
**పెద్దేముల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి దేశానికి సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజలసేవలకే అంకితమైందని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్ అన్నారు. బుదవారం రాజీవ్‌గాంధి జయంతిని పురస్కరించుకొని పెద్దేముల్ మండలకేంద్రలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీమైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్‌కుమార్ గుప్తా, బీసీ సెల్ అధ్యక్షుడు బుద్దారం వెంకటయ్య, మాజీ కోఆప్షన్‌సభ్యులు యండి.నసీర్, కార్యదర్శి వడ్ల ఆనంద్‌చారి, జైపాల్‌రెడ్డి, కోళ్ళ పెంటప్ప, కోళ్ళ గోపాల్, గాజుల ఇబ్రాహీం, కుమ్మరి విఠల్, డివై అరవింద్, సామెల్‌శబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

**కేశంపేట మండలంలో...**
**కేశంపేట ఆగస్టు 20 ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బుధవారం కేశంపేట మాజీ సర్పంచ్ యేన్నం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు రాణి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జూలపల్లి అనసూయ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీసా కర్ణాకర్ రెడ్డి, గిరి యాదవ్, తైదా పర్వతాలు, హరీష్ రెడ్డి, ఎదిరి నాగేష్, ఎదమ విజయ రెడ్డి,భీమయ్య, మహేష్ ,పోలే పోగు శ్రీధర్,యాదయ్య, సునీల్, తిమ్మాగాల ఆంజనేయులు, మల్లేష్, రామచంద్రి, తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో...**
**తలకొండపల్లి ఆగస్టు 21 ,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణంలో అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని, దేశం అభివృద్ధి చెందడానికి ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి ఎంతో ముందు సూపుతో పరిపాలన కొనసాగించాడని సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేన్ రెడ్డి ,డేవిడ్, అజిమ్, అజిమ్ రవీందర్ నాయక్ , బొల్ల యాదగిరి, రాజేందర్ నాయక్, అశ్వ యాదయ్య, నరసింహ ,చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ...**
**శామీర్‌పేట, ఆగస్టు 20, ప్రభాతవార్త :** శామీర్‌పేట ఉమ్మడి మండలంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ దేవరయాంజాల్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్‌గాంధీ చేసిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమం జరిగింది. దీనిలో మాజీ కౌన్సిలర్ ఎస్. మధుసూదన్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, మాజీప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా మూడుచింతలపల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు పలువురు కాంగ్రెస్ నాయకులు వేసి నివాళులు అర్పించారు. మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మేడ్చల్ ఎఎంసి ఛైర్మన్ బి.నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమం జరిగింది.దీనిలో పలువురు కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చేసిన సేవలను స్మరించారు. ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ నాయకులుగా కృషి చేస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పలు సంస్కరణలు తెచ్చి అమలు చేశారని, ఐటి రంగంకు, యువతకు ఉపాధి ప్రాధాన్యత ఇచ్చారని పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల మాజీ ప్రజాప్రతినిధులు డి.వెంకటేశ, ఇర్రి రవీందర్‌రెడ్డి, వంగ లక్ష్మారెడ్డి, వేణు, పలువురు కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## బాల్య దశ బంగారు దశ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, నేతలు**

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త :**
బాల్య దశ బంగారు దశ అని, చదువుతో పాటు క్రీడాల్లో సహితం రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ విద్యార్థులకు, క్రీడాకారులకు సూచించారు. సౌకర్యాలు కల్పించడం మా బాధ్యత... ఉన్నత శిఖరాలకు చేరాల్సిన బాధ్యత మీది అని ఆయన అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ మినీ స్టేడియంలో రూ.2.65 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక నేతలు, అధికారులు, క్రీడాకారులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ... కుళ్లు కుతంత్రాలు లేని బాల్య దశ బంగారు దశ అని, ఇలాంటి సమయంలో విద్యార్థులు, క్రీడాకారులు తమకు నచ్చిన రంగంలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మన ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి పై ఉందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మాదని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాల్సిన బాధ్యత మీదని అన్నారు. క్రీడాల్లో రాణిస్తే ప్రపంచ స్థాయి గుర్తింపు వస్తుందని, ఇక్కడి ప్రాంత శంకర్, అథ్లెట్‌లో విశేషంగా రాణించారని గుర్తు చేశారు. గత పాలకులు విద్య, క్రీడాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని గత ప్రభుత్వం తీరుపై తనదైన శైలిలో ఎద్దేవా చేశారు. విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులు కల్పిస్తున్నారని అన్నారు.

**ఏటా 200 మంది క్రీడాకారులకు 5వేల ప్రోత్సహకం.**
షాద్‌నగర్ నియోజకవర్గంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు క్రీడాల్లో ఉన్నతంగా రాణించిన వారికి ఒక్కో జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి 5 మంది చొప్పున మొత్తం 40 పాఠశాల నుంచి 200 మందికి ప్రతి ఏటా 5వేల ప్రోత్సహకం తన సొంత నిధుల నుంచి అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. స్టేడియం నిర్మాణం కోసం 2.65 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని, అవసరమైతే మరో 3 కోట్ల నిధులైన మంజూరు చేయిస్తానని ఆయన తెలిపారు. క్రికెట్, వాలీబాల్, చెస్, షటిల్ ఇలా అన్ని క్రీడాలనుంచి కొంత మందిని తీసుకొని ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని విద్యార్థులు క్రీడల్లో రాణించేలా ఇక్కడి నిర్వాహకులు కృషి చేయాలని ఆయన సూచించారు. రెండు నెలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్‌ఖాన్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, చెందితిరుపతిరెడ్డి, రఘు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ విశ్వం, ఎం.డి.ఇబ్రహీం, అందె మోహన్, ముబారక్, ఖదీర్, పురుషోత్తంరెడ్డి, క్రీడాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

## ప్రజా సేవ మహా గొప్పది

### -శామీర్‌పేటలో ఉచిత వైకుంఠ రథం ప్రారంభం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, తోటకూర వజ్రేశ్‌యాదవ్

**శామీర్‌పేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**
ప్రజా సేవ మహా గొప్పదని, అంతిమయాత్ర కోసం ఉచిత వైకుంఠ రథంను మాజీ ఎంపిటిసి సభ్యులు డి.సాయిబాబు తన తండ్రి స్వర్గీయ దప్పు బిక్షపతి జ్ఞాపకార్థం ఏర్పాటు చేయటం అభినందనీయమని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేటలో ఉచిత వైకుంఠ రథం వాహనాన్ని ఆయనతో పాటు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి కూడ పాల్గొని ప్రారంభించారు. సామాజిక సేవగా, సంఘ, ప్రజాసేవగా భావించి శామీర్‌పేట మాజీ ఎంపిటిసి సభ్యులు డి.సాయిబాబు తన తండ్రి స్వర్గీయ దప్పు బిక్షపతి జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఉచిత వైకుంఠ రథం వాహనాన్ని అంతిమ యాత్ర కోసం ప్రజలకు సేవలు అందించటానికి ఏర్పాటు చేయటం పట్ల పలువురు అభినందించారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డిలు మాట్లాడుతూ అంతిమ యాత్ర కోసం వైకుంఠ దామానికి తీసుకవెళ్లటానికి వైకుంఠ రథంను ఏర్పాటు చేసి సౌకర్యం కల్పించటం ప్రశంసనీయమన్నారు. సాయిబాబు తండ్రి స్వర్గీయ దప్పు బిక్షపతి జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి వైకుంఠ రథం వాహనాన్ని ఏర్పాటు చేయటం మంచి ఆలోచన అని అన్నారు. ప్రజలకు సేవలు అందించాలన్న ఆలోచన రావటం అందులో అంతిమ యాత్ర కోసం ఉచిత వైకుంఠ రథంను ఏర్పాటు చేసి ప్రారంభించటం మంచి అవకాశం అని వారు అన్నారు. ఈ సందర్భంగా శామీర్‌పేట మాజీ ఎంపిటిసి సభ్యులు డి.సాయిబాబు మాట్లాడుతూ ప్రజా సేవలో భాగంగా తన తండ్రి జ్ఞాపకార్థం ఉచిత వైకుంఠ రథంను చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి ప్రారంభించుకోవటం జరిగిందన్నారు. ప్రజా సేవయే లక్ష్యంగా అంతిమయాత్ర కోసం వైకుంఠ రథం అవసరంగా భావించి శామీర్‌పేట గ్రామ ప్రజల వినియోగం కోసం ఏర్పాటు చేసినట్లు ఓ అవకాశంగ భావిస్తున్నట్లు డి.సాయిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబ్, గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, మేడ్చల్ ఎఎంసి ఛైర్మన్ బి.నర్సింలుయాదవ్, డైరెక్టర్ తుంకి బిక్షపతి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, సొసైటీ వైస్‌ఛైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరెక్టర్ వంగ భూమిరెడ్డి,జగ్గంగూడ మాజీ ఎంపిటిసి సభ్యులు ఇర్రి రవీందర్‌రెడ్డి, మండల నాయకులు కె.కృష్ణారెడ్డి, తుంకి మల్లేశ్, దాసరి బాబు, వంగ నర్సింహ్మారెడ్డి, ఎన్.రమేశ్, వై.బిక్షపతి, రమేశ్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, భాస్కర్‌గౌడ్, బి.వెంకటేశ, వెంకటయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలో ఉచిత వైకుంఠ రథం (వాహనం)ను ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, పాల్గొన్న నాయకుల తదితరుల దృశ్యం

## జిల్లా ఎస్పీని కలిసిన బాధితులు

**ధారూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:**
ఈ నెల 13న ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో హోటల్ యజమానిపై దాడికి పాల్పడిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ విషయమై బుధవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి బాధితులు, సిపిఎం నాయకులు వెళ్ళారు. ఈ సందర్భంగా ఎస్పీని కలసి ఫిర్యాదు చేశారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్ మాట్లాడుతూ, నూడుల్స్‌లో నూనె తగ్గిందని హోటల్ యజమా నులపై యాలాల మండలం రాస్నం గ్రామానికి 20 మంది యువకులు దాడి చేయడం సరికాదన్నారు. 20 మందిపై తక్షణమే కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు. రిమాండ్ చేయకపోతే డిజిపి కార్యాలయానికి వెళ్తామని, మహిళా కమిషన్‌ను ఆశ్రయిస్తామని చెప్పారు. లేదంటే ఎస్పీ కార్యాలయం ముందు నిరసన చేస్తామని అన్నారు. ఆయనతోపాటు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, బాధితులు భారతమ్మ, అంజిలమ్మ, బోనయ్యా, అమర్నాథ్ రెడ్డి, అంజిలమ్మ, కాశమ్మ, నర్సింలు, మహేష్ తదితరులు ఉన్నారు.


జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బాధితులు, సిపిఎం నాయకులు

## మూడుచింతలపల్లిలో ఘనంగా విగ్రహాల ప్రతిష్ట
### ..నేడు బోనాలు..రాత్రికి కల్యాణోత్సవం


మూడుచింతలపల్లిలో గౌడసంఘం ఆధ్వర్యంలో శ్రీకంఠమహేశ్వరస్వామి,సురమాంబదేవి విగ్రహాల ప్రతిష్ట, పూజలు జరుగగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, పలువురు నాయకులు,భక్తులు పాల్గొన్న దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**
మూడుచింతలపల్లి గ్రామంలో గౌడసంఘం వారి ఆధ్వర్యంలో శ్రీకంఠమహేశ్వరస్వామి, సురమాంబదేవి, శ్రీరేణుకా ఎల్లమ్మ,వనం మైసమ్మల విగ్రహాల యంత్ర ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. బుధవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం వారు నిర్వహిస్తున్న ఆ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మూడు రోజుల నుంచి పూజా కార్యక్రమాలు ఘనంగ నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం బోనాలు, రాత్రికి శ్రీకంఠమహేశ్వరస్వామి,సురమాంబదేవిల, శ్రీరేణుకా ఎల్లమ్మ జమదగ్నిల కల్యాణ మహోత్సవాలు నిర్వహించటం జరుగుతుందని గౌడసంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి ఛైర్మన్ బి.నర్సింలు యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డిలు సందర్శించి పూజలు చేశారు. దీనిలో మూడుచింతలపల్లి,శామీర్‌పేట మండలాల నాయకులు వంగ లక్ష్మారెడ్డి, డి.వెంకటేశ, కె.కృష్ణారెడ్డి, జె.నర్సింలు, పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ గౌడసంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## డబ్బులు వసూలు చేసిన మీసేవా యజమానిపై చర్యలు తీసుకోవాలి

**పూడూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** రేషన్‌కార్డులు ఇప్పిస్తానని,భూమి విరాసత్ చేయిస్తానని డబ్బులు వసూలు చేసిన మీసేవా యజమానిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు అజీంపటేల్,బిజెపి జిల్లాపార్టీ ఉపాధ్యక్షులు మల్లేశంలు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళ,బుధవారం పూడూరు మండల తహశీల్దారు భరత్ కుమార్‌గౌడ్‌కు బాదితులతో కలిసి వేరువేరుగా పిర్యాదులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే రేషన్‌కార్డులకోసం మీసేవా యజమాని సురేష్ మండలం పరిధిలోని మన్నెగూడ గ్రామానికి చెందిన అర్హతలు ఉన్నా లబ్దిదారులను మోసపుచ్చి ఒక్కోవ్యక్తిదగ్గర సుమారు రూ 15వందల వరకు వసూలు చేశారని ఆరోపించారు.డబ్బులు వసూలు చేసే సమయంలో రెండు మూడు రోజుల్లో రేషన్‌కార్డు ఇప్పిస్తానని చెప్పి ఇప్పించక పోవడంతో అనుమానం వచ్చి తనదృష్టికి బాదితులు తెచ్చారని వివరించారు.ఈ విషయం తెలుసుకున్నతాను బాదితులతో కలిసి తహశీల్దారుకు పిర్యాదుచేశామని తెలిపారు. అదేవిధంగా పూడూరు గ్రామానికి చెందిన చాకలి బుచ్చయ్య దగ్గర భూమి విరాసత్ చేయిస్తానని మీసేవా యజమాని రూ.50వేలు వసూలు చేసి పనిచేయలేదని బిజెపి నాయకులు మల్లేశం ఆరోపిస్తూ బాదితుడితో కలిసి తహశీల్దారుకు పిర్యాదు చేశారు.ఇది ఇలా ఉండగా రాజకీయ కక్షతోనే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని,తను ఎవ్వరిదగ్గర డబ్బులు వసూలు చేయలేదని మీసేవా యజమాని సురేష్ వివరించారు.

**తహసీల్దారు వివరణ**
మండల కేంద్రంలోని మీసేవా యజమాని సురేష్ డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపిస్తూ అందిన పిర్యాదుల విషయంపై తహహీల్దారు భరత్‌కుమార్‌ను వివరణకోరగా,మీసేవా యజమానిపై పిర్యాదులు అందింది వాస్తవమేనని ఈవిషయంపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానని వివరించారు.

## పారిశుధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట ఆగస్టు 20 ప్రభాతవార్త**
కేశంపేట మండల పరిధిలోని మండలం సంగెం గ్రామం లో గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న జోగన్నగూడెం రమేష్ బుధవారం ఆకస్మికంగా మృతి చెందాడు. గ్రామపంచాయతీ కార్మికుడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎంపీడీవో కిష్టయ్య మృతుడి దహన సంస్కారాల కోసం గ్రామ పంచాయతీ తరఫున, పంచాయతీ కార్యదర్శి సందీప్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి రూ.5,000/ ఆర్థిక సహాయం అందజేశారు. కార్మికుడి సేవలను గుర్తించి మానవత్వంతో ముందడుగు వేసిన అధికారులు, బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి తమ సానుభూతి తెలిపారు.

# మున్సిపల్ కమిషనర్ మెడకు ఉచ్చు

## -మూడు ఛాంబర్లకు తాళాలు
## -ఏసిబి దాడులతో కానరాని అధికారులు !!



మున్సిపల్ ఆఫీసు.



తాళం వేసిన కమిషనర్ ఛాంబర్.



తాళం పడిన రెవెన్యూ అధికారి ఛాంబర్.



మూతపడిన మేనేజరు ఛాంబర్.

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
తాండూరు మున్సిపల్ ఆఫీసుపై ఏసీబీ దాడులతో కీలక విభాగాల ఛాంబర్లకు తాళాలు పడ్డాయి. మంగళవారం రెవెన్యూ విభాగం అధికారి జీ.రమేష్ రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కుకున్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి, రెవెన్యూ అధికారి అశోక్, మేనేజరు నరేందర్‌రెడ్డి ఛాంబర్లకు తాళాలు వేశారు. తాజా అవినీతి వ్యవహారంలో కమిషనర్ పైనే ఎక్కువగా ఆరోపణలు వచ్చాయి. మంగళవారం దాడుల సమయంలో ఆయన ఫోన్ స్విచాఫ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం వరకు ఆఫీసుకు రాలేకపోయారు. మధ్యాహ్నం తర్వాత ఇలా వచ్చి అలా వెళ్లిపోయారని సిబ్బంది తెలిపారు. రెవెన్యూ ఆఫీసర్ ఇప్పటికే సెలవులపై ఉన్నారు. మేనేజరు మధ్యాహ్నం వరకు విధులకు హాజరు కాలేదు. తాండూరు మున్సిపాలిటీలో చాలాకాలంగా అవినీతి, అక్రమాల తతంగం సాగుతున్నా ఐదారేండ్లుగా పతాక స్థాయికి చేరుకుంది. ఈ వ్యవహారం తెలుసుకున్నఎమ్మెల్యే బీ.మనోహర్‌రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. పలుమార్లు మందలించారు కూడా. కొత్త కమిషనర్లు వచ్చేందుకు ఆసక్తి చూపించనందున విక్రమ్‌ను కొనసాగిస్తున్నారు. మంగళవారం రాత్రి వరకు రమేష్ నివాసంలో ఏసీబీ సోదాలు జరిపారు. మరోవైపు ఆఫీసులో రమేష్‌ను విచారించారు. ఫిర్యాదుదారు ఇర్షాద్, నలుగురు ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో పంచనామా పూర్తి చేశారు. ఈ అవినీతి ఎపిసోడ్‌లో కమిషనర్‌కు వాటా ఉన్నట్లు పట్టుబడిన రమేష్ వాంగ్మూలం ఇచ్చినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. తీసుకున్న లంచంలో రూ.5 వేలు కమిషనర్‌కు, రూ.2 వేలు బిల్ కలెక్టర్‌కు ఇస్తామని అంగీకరించినట్లు తెలిసింది. ఆర్వోకు కూడా వాటా ఉంటుందని, ప్రస్తుతం ఆయన సెలవులో ఉన్నందున ఈ అమౌంట్ తామే పంచుకుంటామని అంగీకరించినట్లు తెలిసింది. ఆస్తుల మ్యుటేషన్లు, ఇంటి నెంబర్ల కేటాయింపు అంశంపై కమిషనర్, ఆర్వోలు కంప్యూటర్‌లో లాగిన్ అవుతూ సంతకాలు చేస్తారని, పని పూర్తయిన తర్వాత వారికి వాటాలు అందజేస్తారని తెలిసింది. ఇలా ప్రతినెలా రూ.10 లక్షల మేరకు లంచాల రూపేణా అధికారులకు చేరుతున్నట్లు ఫిర్యాదుదారు ఇర్షాద్ మీడియాకు చెప్పారు. పక్కా ఆధారాలు ఏసీబీకి చేరడంతో కమిషనర్ విక్రమ్ సింహారెడ్డిని కూడా విచారించే అవకాశాలు ఉన్నాయి. ఆరోపణలు వచ్చినందున ఆయనను తప్పించనున్నారు. త్వరలో కొత్తవారికి బాధ్యతలు అప్పగించవచ్చని భావిస్తున్నారు. బుధవారం మున్సిపల్ ఆఫీసు కళావిహీనంగా మారింది. కిందిస్థాయి ఉద్యోగులు, కార్మికులు, తాత్కాలిక వేతన ఉద్యోగులు కనిపించారు. వారిలో కూడా ఏసీబీ భయం తాలూకా ఛాయలు కనిపించాయి. తాండూరులో ఇంకా వివిధ శాఖల్లో అవినీతి కంపు కొడుతోంది. విపక్షాలు దీన్ని ఆసరగా తీసుకుని అధికారపక్షాన్ని ఇరకాటంలో పడేసే యోచనలో ఉన్నాయి. ఆరు నెలల క్రితం ఏసీబీ రైడ్స్ జరిపి ఓ రెవెన్యూ అధికారిని పట్టుకున్న అంశాన్ని గుర్తు చేస్తున్నారు. డివిజన్‌ను ప్రక్షాళన చేసే దిశగా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది.

### రక్షణ కల్పించాలి : ఇర్షాద్

తనను హతమార్చేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నాయని ఫిర్యాదుదారుడైన బీఆర్ఎస్ నాయకుడు ఇర్షాద్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. గతంలో అవినీతికి పాల్పడిన రిజిస్ట్రార్‌ను ఏసీబీకి పట్టించానని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా తనకే సమస్య ఎదురైనందున మున్సిపల్ అధికారిని పట్టించానని తెలిపారు. రెండు సంఘటనలు దృష్టిలో పెట్టుకొని కొంతమంది తనను టార్గెట్ చేశారని వాపోయారు. ఇదే అంశాన్ని ఏసీబీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన అనంతరం తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఇర్షాద్ తెలిపారు. తనకు రక్షణ కల్పించాలని కోరారు.

## వ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్
### కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి



ఫాగింగ్ యంత్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

**తాండూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త :**
పట్టణంలో అంటు వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాల ద్వారా మందు పిచికారి చేస్తామని తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు వెంకటయ్య, ఉమేష్ తెలిపారు. బుధవారం మూడు యంత్రాలను ఉపయోగంలోకి తీసుకువచ్చారు. యాంటీ లార్వా మందుల ద్వారా దోమలను అరికడతామని తెలిపారు. ప్రతి వార్డులో మురుగుకాల్వలను శుభ్రం చేసి మందు పిచికారి చేస్తామని చెప్పారు. ప్రస్తుతం అంటువ్యాధుల సీజన్ ఉన్నందున దోమల, పందుల నివారణకు చర్యలు చేపడతామన్నారు. ప్రజలు చెత్తను తమ సిబ్బంది ద్వారా ట్రాక్టర్లకు అందించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదని, మల మూత్ర విసర్జన చేయరాదని కోరారు. అంటు వ్యాధులను అరికట్టేందుకు పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని వారు అన్నారు.

## కూలిన పాత ఇల్లు పరిశీలన



మోత్కుపల్లి గ్రామంలో కూలిన ఇల్లును పరిశీలిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి,

**కోట్‌పల్లి,ఆగస్టు 20, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన పెద్దగొల్ల బాలమణి పాత ఇల్లు ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి మంగళవారం నాడు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఇల్లు కూలిపోయింది. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి స్పందించి బుధవారం నాడు గ్రామంలోని బాలమణి ఇంటికి వెళ్ళి కూలిన ఇల్లును పరిశీలించారు. కూలిన పాత ఇల్లు గురించి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామంలో వర్షాల కురుస్తున్న నేపథ్యంలో శిథిలా వ్యవస్థలో ఉన్న పాత భవనాలు, మరియు పాత ఇల్లులో ఎవరు కుడా నివసించ రాదన్నారు. బాధిత కుటుంబ సభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి అదుకోవాలని వారు కోరారు, ఈకార్యక్రమంలో కారోబార్ అశోక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు,

## పిఆర్‌టియుటిఎస్ మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ




**కేశంపేట ఆగస్టు 20 ప్రభాతవార్త**
కేశంపేట మండల కేంద్రంలో పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా గోడ పత్రిక ఆవిష్కరణ మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఆవిష్కరించిన పి ఆర్ టి యు టీఎస్ సభ్యులు. మాజీ జిల్లా అధ్యక్షులు కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్ ఉపాధ్యాయులకు పిలుపునిస్తూ ఛలో హైదరాబాద్ కదం కదం కదుపుదాం, సెప్టెంబర్ 1న జరగబోయే పెన్షన్ విద్రోహ దిన మహా ధర్నాలో భాగస్వాములమవుదాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉపాధ్యాయుల న్యాయ హక్కుల కోసం సిపిఎస్ రద్దు, ఓపిఎస్ పునరుద్ధరణ తప్పనిసరి అని నొక్కి చెప్పారు. ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర సంఘం తలపెట్టిన మహా ధర్నాకు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులు అత్యధికంగా తరలివచ్చి తమ ఆవేదన, ఆకాంక్షను చాటాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏ. కరుణాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, గౌరవాధ్యక్షులు గోవర్ధన చారి, రాష్ట్ర బాధ్యులు బాలేశ్వర్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్ట్

### 11 సంవత్సరాల నుండి పోలీస్ కండ్లు కప్పి తిరుగుతున్న నిందితుడు

**మంచాల ఆగస్టు 20 ప్రభాతవార్త :**
2006 లో గుజరాత్ రాష్ట్రంలో బచ్చావ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాంగ్ రేప్ చేసిన నిందితుడు సికిందర్ రహమతుల్లా కి 2014 వరకు శిక్ష అనుభవించాడు. 2014 లో పెరోల్ పై బయటికి వచ్చి పోలీస్ అధికారులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. దాదాపు 11 సంవత్సరాల నుండి తప్పించుకొని తిరుగుతున్న నిందితుడి జడ తెలుసుకొని గుజరాత్ పోలీసులు రంగారెడ్డి జిల్లా మంచాల మండలం పోలీస్ స్టేషన్ సిఐ మధును సందర్శించి నిందితుడి గురించి విషయాలు తెలిపారు. సంబంధిత ఆధారాలతో సీఐ మధు తన సిబ్బందితో కలిసి కేవలం 10 నిమిషాలలో నిందితుడు ఆచూకీ తెలుసుకొని గుజరాత్ పోలీసులకు అప్పగించారు.మంచాల సీఐ మధు మాట్లాడుతూ నిందితుడు సికిందర్ రహమతుల్లా మంచాల మండలం లింగంపల్లి గేటు వద్ద ఉన్న గుడ్ల కోళ్ల ఫారం సమీపంలో గత కొన్ని రోజులుగా పనులు చేస్తున్నాడు. గుజరాత్ పోలీసులు ఇచ్చిన ఆధారులతో స్థలాన్ని గమనించి నిందితున్ని తొందరగా పట్టుకున్నారు. గుజరాత్ పోలీసులు మాట్లాడుతూ సుమారు 11 సంవత్సరాల నుండి దొరకని నిందితుడిని 10 నిమిషాలలో పట్టుకోవడం ఆశ్చర్యాన్ని గురి చేసిందని మంచాల పోలీస్ సిబ్బంది పనిని ప్రత్యేకంగా సీఐ మధు ను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మధు సంతోషం వ్యక్తం చేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కేశంపేట ఆగస్టు 20 ప్రభాతవార్త**
కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది జోగన్నగూడెం రమేష్ అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి స్పందించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. వారు తలా రూ.5,000 చొప్పున మొత్తం రూ.10,000 అందజేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చిన వారు, బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి పక్షాన నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఇబ్రహీం, కుమ్మరి నవీన్, కుమ్మరి సురేష్, పుట్టొనిగూడెం అర్జునయ్య, కందురి చంద్రమోళి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

### -పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కొత్తకుంట చెరువును పరిశీలిస్తున్న పరిగి ఎమ్మెల్యే ,జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**పరిగి ఆగస్టు 20 ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలోనే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని వికారాబాద్ డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పత్రికా సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్టుకు డి.పిఆర్. సిద్ధమైందని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్టును తుంగలో తొక్కారని, పరిగి ప్రాంతానికి సాగునీరు, తాగునీరు రాకుండా చేసిందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పూర్తి చేయడానికి అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట రెడ్డి లు పాల్గొన్నారని గుర్తు చేశారు.పలుమార్లు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వంపై ఉద్యమాలు చేశామని, ఈ ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు ఇవ్వాలని గత ప్రభుత్వం ఆలోచన చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి పలుమార్లు ప్రాజెక్టుల విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ద్వారా గత బడ్జెట్లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు.త్వరలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతానికి కాలువల ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని, త్రాగునీటి కొరకు కృష్ణ గోదావరి నదులను అనుసంధానం చేసి త్రాగునీరు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పరిగి నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి బిటి రోడ్డు ఏర్పాటే లక్ష్యంగా రోడ్లను నిర్మిస్తామన్నారు.. పరిగి పట్టణంలో రూ. 26 కోట్ల తో నిర్మించే ఆసుపత్రి భవన నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం తాత్కాలిక తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్, జిల్లా ఎస్పి లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కొత్త కుంట చెరువు భారీ వర్షాలకు నిండి అలుగు పారుతుండడంతో ఎమ్మెల్యే, అధికారులు చెరువును పరిశీలించారు. పరిగి ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను కలెక్టర్ తో కలిసి పరిశీలించి,పలు సూచనలను అందించారు. పరిగి నుండి షాద్నగర్ వరకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారని,త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపడతామన్నారు.

## తాండూరులో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలి

### - రైల్వే డిఆర్ఎంకు మార్వాడి యువమంచ్ ప్రతినిధుల వినతి



రైల్వే డిఆర్ఎంకు వినతిపత్రం అందిస్తున్న మంచ్ ప్రతినిధులు

**తాండూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరు రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపేలా చూడాలని తాండూరు మార్వాడి యువమంచ: ప్రతినిధులు దక్షిణ మధ్య రైల్వే శాఖ డిఆర్ఎం డా. గోపాలక్రిష్ణన్‌కు వినితిపత్రం అందించారు. తాండూరు రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న అధునీకరణ పనులను పరిశీలించేందకు బుధవారం డిఆర్ఎం డా. గోపాల క్రిష్ణన్ వచ్చారు. విషయం తెలుసుకున్న మార్వాడి యువమంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహన్ సారడా, తాండూరు అధ్యక్షులు అనిల్ సారడా, కార్యదర్శి సచిన్ రాఠీ, మాజీ అధ్యక్షులు విజయ్ ప్రకాష్ సారడా డిఆర్ఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. తాండూరు నుండి చాలా మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు రైళ్ల ద్వారా ప్రయాణాలు సాగిస్తున్నారని వివరించారు. వారి సౌలభ్యం కోసం తాండూరు నుంచి పుష్‌పుల్ రైలును ఉదయం 7గంటలకు, హైదరాబాద్ నుంచి సాయంత్రం 7గంటలకు నడిపించేలా చూడాలని కోరారు. అదేవిదంగా ప్రయాణికులకు అనుకూలంగా ఎక్స్‌ప్రెస్ రైళ్లలో రిజర్వేషన్ బోగీలను పెచాలని కోరారు. దీంతో పాటు యశ్వంత్‌పూర్ – గోరఖ్‌పూర్, యశ్వంత్‌పూర్ – కటార, భువనేశ్వర్ – పూణే రైళ్లను తాండూరులో ఆపేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## సిఎం సహాయ నిధి రూ.60వేలకు మించి ఇవ్వడం లేదు : ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

### - ఆసుపత్రి ఖర్చుల్లో 50శాతమైనా ఇవ్వాలి



చెక్కులను, ఎల్ఓసీలను అందజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** బీద ప్రజలకు అండగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 60వేలకు మించి ఇవ్వడం లేదని, తద్వారా ఎక్కువ మొత్తంలో ఖర్చు చేసుకున్న బీద ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోతుందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ లబ్ధిదారులు ఖర్చు చేసిన దాంట్లో 50 నుంచి 60 శాతం వచ్చేలా చూశారని ఆయన గుర్తు చేశారు. సహాయ నిధికి బీద ప్రజలే ఎక్కువగా ధరఖాస్తు చేసుకుంటారని, అలాంటి వారికి ఆసుపత్రి ఖర్చులో 50 శాతం అయినా అందజేసేలా చూడాలని మీడియా ద్వారా సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన కోరారు. అదేవిధంగా ఒకటి రెండు ఆసుపత్రిల్లోనే ఎల్ఓసీలు రావడం జరుగుతుందని, అన్ని ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి అందేలా చూడాలని ఆయన సూచించారు. రోడ్లు అస్తవ్యస్తంగా ఉండటం వల్ల చాలా చోట్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల్లో సైతం గాయపడిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలబడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని ఆయన తెలిపారు. వర్షాలకు దెబ్బతిన అస్తవ్యస్తంగా తయారైన రోడ్లను బాగు చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**సహాయం పొందింది వీరే...**

ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ఓసీలను అందుకున్న వారిలో భూత్పుర్ మండలం కరివేన గ్రామానికి చెందిన ఎం.చంద్రశేఖర్‌రెడ్డి 2 లక్షలు, కడ్తాల్ మండలం ఎకువైపల్లి గ్రామానికి చెందిన జోగు శ్రావణ్ 2లక్షలు, దేవరకద్రకు చెందదిన ఎ.పుష్పలతకు 2 లక్షల20వేల చెక్కులను అందజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పొందిన వారిలో షాద్‌నగర్‌కు చెందిన జైనాబి, ధరణిదేవి, బూరుగడ్డ తండాకు చెందిన మూడవత్ మంగమ్మ, దేవునిపల్లి గ్రామానికి చెందిన మంజుల, బూర్గుల గ్రామానికి చెందిన లింగారెడ్డిగూడ నరసింహులు, కిషన్ నగర్ గ్రామానికి చెందిన కావేటి మంగమ్మలకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్, కిషన్ నగర్ మాజీ సర్పంచి శ్రీశైలంయాదవ్, దేవునిపల్లి మాజీ సర్పంచి రవీందర్‌గౌడ్, బూరుగడ్డ తండా అధ్యక్షుడు రవీందర్‌నాయక్, దేవునిపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు యాదయ్య, నగరం శ్రీనివాస్‌గౌడ్, జయంత్‌రెడ్డి, గోవింద్, మల్లయ్య, సురేష్, మహేష్, కుమ్మరి ప్రశాంత్, మంగలి శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అబివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే



ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్‌లు అందిస్తున్న రాంమోహన్‌రెడ్డి

**దోమ.ఆగష్టు 20 ప్రభాతవార్త :**
ప్రభుత్వం పేదవారికి అందిస్తున్న పథకాలు మహిళలకు పెద్దపీట వేస్తునట్లు పర్గి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు.బుదవారం నాడు దోమ మండల కేంద్రంలోని రైతు వేదికభవనంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్‌లు,మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఇందిరమ్మఇండ్లు, వడ్డీలేనిరుణాలు,ఉచితబస్సు,మహాలక్ష్మిపథకం,అమ్మఆదర్శకమిటి,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి డ్వాక్రా సంఘాలురుణాలు,ఫుడ్‌ప్రాసెసింగ్‌యూనిట్లు,వంటికార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం ఆర్థికపరంగా ఇబ్బందుల్లో ఉన్నాకూడ ఇచ్చినహామిలు నెరవేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతి నియోజక వర్గానికి మెదటివిడతలో 3500 ఇండ్లు మంజురుచేయడం జరిగిందని రాబోయే మూడు సంవత్సరాల్లో 20 వేల ఇండ్లు మంజురు చేయడం జరుగుతందనిఅన్నారు.ప్రతి గ్రామానికి బిటి రోడ్ల సిసి రోడ్ల నిర్మాణం చేయడం జరుగుతందని మారుమూల తాండాలకు లింకు రోడ్ల నిర్మాణం చేయడం జరుగుతందని తెలిపారు.ఎస్సి కార్పోరేషన్ ద్వారా శిక్షణ పొందిన మహిళలకుమండలములోని అన్ని గ్రామాల వారికి 35 మందికి కుట్టుమిషన్‌లు అందజేశారు.దోమలో 99 మందికిఇందిరమ్మ ఇండ్లు మంజురుకాగ ప్రొసిడింగ్‌లు అందజేశారు.ఈ కార్యక్రమములో దోమ తమాసిల్‌దార్‌గోవిందమ్మ,యంపిడివో గ్యామా,పంచాయతీరాజ్ డియి ఉమేశ్‌కుమార్,దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులుమాలి విజయకుమార్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మెన్ యాదవరెడ్డి,ఏఎంసి డైరెక్టర్ ప్రబాకర్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులుమాలి శివకుమార్‌రెడ్డి,శాంత్‌కుమార్,డైరెక్టర్ జాకటి వెంకటయ్య,రాఘవేందర్‌రెడ్డి,బంగ్లయాదయ్య,దాదాపూర్ బసన్నగౌడ్,దుద్యల మల్లేశ్ యాదవ్,జాకారం నారాయణ,ఇందిరమ్మ కమిటి సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి నోచుకోలేక లేనిపోనీ ఆరోపణలు

**దౌల్తాబాద్,ఆగస్టు 20,ప్రభాతవార్త:**
దౌల్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక బీసీ హాస్టల్ ముందు ఉన్న కాంపౌండ్ విషయమై బుధవారంరోజు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై చేసిన ఆరోపణలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్‌రావ్ ఖండించారు.ఈ సంధర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ..హాస్టల్ కాంపౌండ్ విషయంలో అక్కడున్న స్థలం కబ్జాకు గురైందని బీఆర్ఎస్ నాయకులు చెప్పడం విడ్డురంగా ఉందని నొక్కి చెప్పారు.అదేవిధంగా స్థలం కబ్జా గురించి స్థానిక తహసీల్దార్‌కు హాస్టల్ వార్డెన్ పూర్తి వివరాలు చూపించారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. అనవసరమైన ఆరోపణలు చేసి అభివృద్ధికి అడ్డుపడటం సరైనదికాదని అన్నారు.బీఆర్ఎస్ నాయకులు పద్దతి మార్చుకవాలని ఆయన ఈ సంధర్భంగా హెచ్చరించారు.

## మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి : తహసీల్దారు



పూడూరు మండలం ఎన్కెపల్లి ఆదర్శపాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న తహశీల్దారు భరత్‌కుమార్‌గౌడ్,తదితరులు

**పూడూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందజేయాలని తహశీల్దారు భరత్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.బుధవారం పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి ఆదర్శ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యతగల్ల భోజనాన్ని అందజేయాలని సూచించారు.పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

**దుద్యాల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఎస్సై యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా, బందోబస్తు కోసమే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం ప్రవేశపెట్టామన్నారు. రాష్ట్ర పోలీస్ వెబ్ సైట్ లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు సంబంధించిన అ నుమతి కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండపాల ఏర్పాటు నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో అ నుమతి తీసుకోవడం వల్ల మండపాలు ఎక్కడ ఏర్పాటు చేస్తు న్నారని పూర్తి సమాచారం పోలీసుల వద్ద ఉంటుందన్నారు. ఉత్సవాలు ముగిసే వరకు పోలీసు భద్రత కల్పించడం సులభంగా ఉంటుందన్నారు.